06ATP27_06ATP27.qxd 03-06-2025 PM 11:04 Page 1



## వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ కార్యక్రమానికి తరలిరండి

-మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, జూన్ 3 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఎన్నికల సమయంలో హామీలిచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తీ అవుతున్నా ఏఒక్క హామీ అమలు చేయకుండా ప్రజలను కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నమ్మించి మోసంచేసి వెన్నుపోటు పొడవటంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జరిగే వెన్నుపోటు దినం నిరసన ర్యాలీకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో ఉదయం 10 గంటలకు ఉరగాద్రి కళ్యాణ మండపం నుండి నిరసన ర్యాలీ ప్రారంభమైన తహశీల్దార్ కార్యాలయం వరకు జరుగుతుందన్నారు. ప్రజలకిచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందించడం జరుగుతుందని వివరించారు.

## వేరుశెనగ విత్తనకాయల కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

-ఉరవకొండ డివిజన్‌లో 7,762 క్వింటాళ్లు వేరుశెనగ కేటాయింపు

-విలేఖరులతో వ్యవసాయశాఖ ఏడీ పద్మజ, ఏవో శుభకర్

ఉరవకొండ, జూన్ 3 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఏడీఏ పద్మజ, ఏవో శుభకర్

వేరుశెనగ విత్తనకాయల కోసం రైతులు రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మజ తెలిపారు. స్థానిక ఏడీఏ కార్యాలయంలో మంగళవారం ఏవో శుభకర్‌తో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం ఉరవకొండ డివిజన్‌కు కే-6 రకం, కే-1812 రకం, టీసీజీఎస్-1694 రకం కలిపి 7,762 క్వింటాళ్ల వేరుశెనగను కేటాయించారన్నారు. ఇందులో గుంతకల్లు మండలానికి 2,800 క్వింటాళ్లు, ఉరవకొండ మండలానికి 2,000 క్వింటాళ్లు, వజ్రకరూరు మండలానికి 2,200 క్వింటాళ్లు, విడపనకల్లు మండలానికి 662 క్వింటాళ్ల విత్తనం కేటాయింపు జరిగిందన్నారు. ఇప్పటికే ఆయా మండలాలోని రైతు సేవా కేంద్రాలకు విత్తనం చేరిందన్నారు. కే-6, టీసీజీఎస్ 1694 రకాల విత్తనకాయలు క్వింటాల్ పూర్తీ ధర 9,300 రూపాయలుకాగా 40శాతం రాయితీ 3,720 రూపాయలుపోనూ రైతు 5,580 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. కెఎల్ 1812 రకం విత్తనకాయల పూర్తీ ధర 8,200 రూపాయలుకాగా ఇందులో 40శాతం రాయితీ 3,280 రూపాయలుపోనూ రైతు 4,920 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.

## అతిసార మరణాలు జరుగకుండా అవగాహన కల్పించండి

-ఆశ డే కార్యక్రమంలో రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని



ఆశ డే కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ పావని

ఉరవకొండ, జూన్ 3 ప్రభాతవార్త

అతిసార మరణాలు జరుగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారి డాక్టర్ పావని సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో మంగళవారం ఆశ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ కలుషిత నీరు, ఆహారం తీసుకోవడంవల్ల అతిసార ప్రబలుతుందని ముఖ్యంగా చిన్న పిల్లలు, వయసుమల్లిన వారిలో అతిసార మరణాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించడం, కాచి చల్లార్చిన నీటిని తాగడం, ఆహారాన్ని వేడిగా ఉన్నపుడే భుజించడం ద్వారా అతిసారను నివారించవచ్చన్నారు. ఆశ ఈ-యాప్ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని, ప్రెగ్నెన్సీ కిట్లు తగినంతగా నిలువ ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎంలు, సీహెచ్‌వో/ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విత్తన వేరుశనగకు రిజిస్ట్రేషన్ చేసుకోండి

బత్తలపల్లి జూన్ 3 ప్రభాతవార్త

విత్తన వేరుశనగ కాయలు కావాల్సినరైతులు వారి పేర్లను మండలంలోని సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో విత్తన రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని ఏవో ఓబిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలానికి 1500 క్వింటాలు విత్తన వేరుశనగ కేటాయించారన్నారు. కె 6, రకం విత్తన వేరుశనగ 30 కేజీల బస్తా పూర్తి ధర రూ.2790 కాగా, 40 శాతం సబ్సిడీ పోనూ రైతు వాటాగా రూ.1674లు చెల్లించాలన్నారు. అర ఎకరం వరకు (30 కేజీల వేరుశనగ బ్యాగ్ ) ఒక బ్యాగ్, అర ఎకరం నుంచి ఎకరం వరకూ 2 బ్యాగులు, ఒక ఎకరం నుంచి ఆ పైన భూమి వున్న రైతులకు 3 బ్యాగులు గరిష్టంగా అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## వేరుశనగ విత్తన కాయలను పరిశీలించిన తహసిల్దార్

అమరాపురం జూన్ 3 ప్రభాతవార్త



వేరుశనగ స్టాకును పరిశీలిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కే శివరం గ్రామంలోని రైతు సేవా కేంద్రం నందు నిల్వ ఉన్న సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను అమరాపురం తహసిల్దార్ లక్ష్మీనరసింహం మంగళవారం పరిశీలించారు. ప్రస్తుతం వేరుశనగ విత్తన కాయలు కావలసిన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఆన్లైన్ సేవలను రైతు సేవా కేంద్రం నందు ప్రారంభించినట్లు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా విత్తన కాయల నాణ్యతను కూడా రైతుల సమక్షంలో పరిశీలించారు.

## జగన్‌కు మించిన వెన్నుపోటుదారుడు రాష్ట్రంలో ఎవరు ఉండరు

- ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు
- ఇప్పుడు వెన్నుపోటు అంటూ నాటకాలకు తెర లేపుతున్నారు
- వైసిపి నిరసన కార్యక్రమాలపై పరిటాల శ్రీరామ్ ఆగ్రహం
- ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చేలా పని చేయవద్దని సూచన



ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశమైన పరిటాల శ్రీరామ్

బత్తలపల్లి, జూన్ 3 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డికి మించిన వెన్నుపోటు దారుడు మరెవరు ఉండరని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. బత్తలపల్లి మండల కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడా అవినీతికి తావు లేకుండా పాలన సాగిస్తోందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంతో క్రమశిక్షణగా ఉండాలన్నారు. ఎక్కడ ఇబ్బందులు కలిగించకుండా కూలీలకు పనులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే కచ్చితంగా ప్రభుత్వం వైపు నుంచి చర్యలు ఉంటాయన్నారు. మరోవైపు వైసీపీ నాయకులు వెన్నుపోటు దినమంటూ చేపట్టిన కార్యక్రమంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత బాబాయికి గొడ్డలి పోటు వేసి కుటుంబం నుంచే వెన్నుపోటును ప్రారంభించారని శ్రీరామ్ అన్నారు. సొంత చెల్లి తల్లికి న్యాయం చేయకుండా... తన స్వార్థాన్ని చూసుకున్నవ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అంటూ విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు కాంగ్రెస్ కు వెన్నుపోటు పొడిచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారన్నారు. నమ్మి ఓట్లు వేసిన ప్రజలను ఐదేళ్లపాటు మోసం చేసి దగా చేసిన జగన్ రెడ్డికి ఇప్పుడు మాట్లాడే అర్హత కూడా లేదని శ్రీరామ్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడుతూ ఒవైపు అభివృద్ధి.. ఇంకోవైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని శ్రీరామ్ అన్నారు. మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, ఉచితగ్యాస్ సిలిండర్లు ఇప్పటికే అమలవుతున్నాయన్నారు. ఈ నెలలోనే అమ్మకు వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు కూడా అమలు చేస్తారన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా ఉంటుందన్నారు. ఈ ఏడాది కాలంలోనే 70శాతం హామీలు నెరవేర్చి.. ప్రజలకు ఒక మంచి పాలన అందిస్తుంటే.. దొంగే దొంగ ఉన్నట్టుగా వైసిపి వెన్నుపోటు దినం కార్యక్రమాలు నిర్వహిస్తోందని శ్రీరామ్ అన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్న వైసిపికి రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి నాగభూషణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ముల్లగూరి అయ్యప్ప, సురేంద్ర నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## జింక అడ్డు వచ్చి బైక్ మీద నుంచి కింద పడ్డ వ్యక్తి

అక్కడికక్కడే మృతి చెందిన జింక

బైక్ మీద నుంచి కింద పడ్డ వ్యక్తికి తీవ్ర గాయాలు పరిస్థితి విషమం

వజ్రకరూరు జూన్ 3 ప్రభాతవార్త



ఘటన స్థలంలో మృతి చెందిన జింకను పరిశీలిస్తున్న ఎస్ఐ నాగ స్వామి

బైక్ ప్రేమించిన వ్యక్తికి జింక అడ్డుగా రావడంతో జింక నుండి కొని బైక్ మీద నుండి కింద పడి వ్యక్తికి తీవ్ర గాయాలు పాలై జింక అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మంగళవారం ఉరవకొండ గుంతకల్ ప్రధాన రహదారిలో తట్రకల్లు గంజికుంట మార్గమధ్యంలో చోటుచేసుకుంది. ఎస్సై నాగ స్వామితెలిపిన వివరాల మేరకు గుంతకల్లు మండలంలోని ములకులపేట గ్రామానికి చెందిన ప్రసన్న కుమార్ అనే వ్యక్తి ఉరవకొండ నుంచి గుంతకల్ కు తిరిగి వెళుతుండగా తట్రకల్లు గ్రామం దాటిన తర్వాత పొలంలో నుండి జింక బైకుకు అడ్డుగా వచ్చి తగిలింది. బైకు అదుపుతప్పి బాధితుడు కిందపడి తీవ్రగాయాల పాలయ్యాడు. జింక అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న ఎస్సై అక్కడకు చేరుకొని పరిసరాలను పరిశీలించాడు గాయపడిన వ్యక్తిని 108 వాహనంలో గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు పరిశీలించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించారు.

## మహిళ అదృశ్యం కేసు నమోదు

వజ్రకరూరు జూన్ 3 ప్రభాత వార్త

మండలంలోని చాబాల గ్రామానికి చెందిన మహిళ కనిపించడం లేదంటూ కుటుంబ సభ్యులు వజ్రకరూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఫిర్యాదు మేరకు శైలజ అనే మహిళ ఈనెల 1న కుటుంబ సభ్యులతో గొడవపడి ఇంటిలో నుండి బయటకు వెళ్ళింది. తిరిగి వస్తుందని కుటుంబ సభ్యులు పట్టించుకోలేదు. చీకటి పడిన ఆమె తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో బంధువులకు ఫోన్ల ద్వారా సమాచారం అందించి ఆరా తీశారు. రెండు రోజులు గడిచిన ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగ స్వామికి ఫిర్యాదుచేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వయోవృద్ధులకు ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు- తహసిల్దార్ లక్ష్మీనరసింహం




ఇంటి వద్ద సరుకులు అందిస్తున్న దృశ్యం

అమరాపురం జూన్ 3 ప్రభాతవార్త

మండలంలో వయోవృద్ధులకు ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ చేపట్టనున్నట్లు అమరాపురం తహసిల్దార్ లక్ష్మీ లక్ష్మీనరసింహం తెలిపారు. మండల పరిధిలోని గౌడనకుంట చౌక ధర దుకాణం నందు వయోవృద్ధురాలు లింగమ్మకు నిత్యవసర సరుకులను ఆమె ఇంటి వద్దనే తహసిల్దార్ సంబంధిత డీలర్ సమక్షంలో అందజేశారు. మండల వ్యాప్తంగా ప్రతి షాపులోనూ కూడా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. వయోవృద్ధుల రేషన్లను ఇంటి వద్దకు అందజేసే కార్యక్రమాన్ని డీలర్లు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు గౌడనకుంట నాగరాజు, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## దేవాలయ భూములను పరిరక్షించాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



అధికారులనుద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి .ఎస్.చేతన్

పుట్టపర్తి(కల్చరల్), జూన్ 3, ప్రభాతవార్త

దేవాలయ భూములను అన్యాకృతం కాకుండా పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కన్ఫరెన్స్ హాల్ నందు దేవాలయ భూములను పరిరక్షణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి.రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడెక్కడ దేవాలయ భూములు ఉన్నాయో సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ధర్మవరం డివిజన్ నందు దేవాలయ భూములను దురాక్రమనకు గురికాకుండా కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారి నరసింహ రాజు, సర్వే ల్యాండ్ అండ్ రికార్డ్ అధికారి విజయశాంతి భాయ్, డిపిఒ సమత, జిల్లా రిజిస్టర్, ఆర్ అండ్ బి ఇంజనీర్ పాల్గొన్నారు.

## అరుణాచల గిరి ప్రదక్షణకు ప్రత్యేక బస్సు

ధర్మవరం రూరల్ జూన్ 03 ప్రభాతవార్త



భక్తులకు తెలియజేస్తున్న డిపో మేనేజర్ సత్యనారాయణ

అరుణాచల గిరి ప్రదక్షిణ సందర్శించే భక్తులకు ఏపీఎస్ ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ సత్యనారాయణ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తారీకు ఉదయం 6 గంటల కు ధర్మవరం నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి 11 తారీఖున కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ మీదుగా అరుణాచల గిరి ప్రదక్షణ దర్శనం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవచ్చుని ఒక మనిషికి రాను పోను చార్జీ 1400 రూపాయలు మాత్రమేనని అరుణాచల గిరి ప్రదక్షిణ చేసుకునే భక్తాదులు ఆర్టీసీ బస్టాండ్ నందు రిజర్వేషన్ కౌంటర్ సదుపాయం కల్పించామని గిరి ప్రదక్షణకు వెళ్లే భక్తాదులు సీట్లు రిజర్వేషన్ చేసుకోవచ్చుని డిపో మేనేజర్ వి. సత్యనారాయణ తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది సెల్ నెంబర్లు 6303151302, 995922 5859, సంప్రదించవచ్చునని ఆయన తెలియజేశారు.

## జవాన్ బంధువుల భూమి హద్దులు చూపిన రెవెన్యూ అధికారులు

రెవిన్యూ,పోలీస్ అధికారులకు ధన్యవాదాలు



తహసిల్దార్, సీఐ సమక్షంలో సర్వే దృశ్యం

అమరాపురం జూన్ 3 ప్రభాతవార్త

అమరాపురం మండలం ఉదుగూరు గ్రామానికి చెందిన బిఎస్ఎఫ్ జవాన్ డి నరసింహమూర్తి తన భార్య తండ్రి కదురప్ప భూమిని శివరం మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు అనే అతడు కబ్జా చేయడం జరిగిందని మా బంధువులు సాగు చేయడానికి వెళితే గొడవలకు గొడవలకు దిగుతున్నాడని దీనిపై రెవెన్యూ పోలీస్ అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేదని తనకు న్యాయం చేయాలని తాను ప్రచురించిన వీడియో నందు డాక్యుమెంట్లను చూపుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ చొరవ తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ సోషల్ మీడియాలో వైరల్ కావడం విధితమే. దీనికి స్పందించిన తహసీల్దార్ లక్ష్మీనరసింహం, మడకశిర సీఐ రాజకుమార్, అమరాపురంఎస్సై ఇషాక్ బాషా, గుడిబండ ఎస్సై రాజ కుల్లాయప్ప, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్, ఏఎస్ఐ రామాంజనేయులు రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు శివరం గ్రామ రెవెన్యూ పరిధిలోని భూమిని పరిశీలించి పోలీస్ బందోబస్తు మధ్య మంగళవారం కొలతలు కూడా వేసి జవాన్ మామ కదురప్పకు హద్దులు చూపించారు. మండల సర్వేయర్ పుట్టరాజు విలేజ్ సర్వే అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కదురప్ప మాట్లాడుతూ తనఅల్లుడు విడుదల చేసిన వీడియోకు స్పందించిన తహసిల్దార్ మరియు సిబ్బందికి, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తూ తనభూమియొక్క హద్దులను చూపించి న్యాయం చేశారని తెలిపారు. అదేవిధంగా ఈ భూమికి సంబంధించిన రికార్డులు పూర్వకాలం నుండి ఉన్నాయని అదేవిధంగా వంశ వృక్షాన్ని కూడా పరిశీలించి తమకు న్యాయం చేయాలని మరో వర్గం వారు అధికారుల వద్ద విన్నవించారు. అయితే కోర్టు ఆదేశాలకు మేరకు కదురప్పకు భూమి యొక్క హద్దులు చూపించాల్సిన ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదని తహసిల్దార్ మరియు సిఐ చెప్పడంతో సజావుగా సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మంత్రి లోకేష్ కు మరియు మడకశిర ఎమ్మెల్యేఎం. ఎస్. రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు సమస్యను పరిష్కరించిన రెవెన్యూ పోలీస్ అధికారులకు కదురప్ప ధన్యవాదాలు తెలిపారు.

## రెవెన్యూ కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా



సిపిఐ కార్యకర్తలు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, జూన్ 3 ప్రభాతవార్త

పేద ప్రజలకు ఇంటి స్థలాలతో పాటు, పక్కా గృహాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గాంధీ సర్కిల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తదుపరి అక్కడ బైటాయించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి గృహ నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి మండల కార్యదర్శి రాందాస్, పట్టణ కార్యదర్శి రాజు, రమేష్, మధు, నరసింహయ్య, వెంకటరాముడు, నజీర్, షఫి, డేనియల్, మహబూబ్‌బీ, పాల్గొన్నారు.

## అసత్యాల ప్రచారానికి అడ్డా జగన్



టిడిపి నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, జూన్ 3 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి సహించలేని మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అసత్యాలను ప్రచారం చేస్తూ ప్రజానీకాన్ని మభ్యపెడుతున్నారని టిడిపి కన్వీనర్ ఎంకె చౌదరి, ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకుడు దిల్కా శ్రీనివాసులు, న్యాయవాది సోమశేఖర్, తదితరులు ఆరోపించారు.. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల్లో జగన్ ప్రభుత్వం చేసిన మోసాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని, అందుకు బదులుగా వెన్నుపోటు దినమంటూ కొత్త నాటకానికి జగన్ తెరలేపారని వారు ఎద్దేవా చేశారు. అన్ని వ్యవస్థలను పద్ధతి ప్రకారం కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోందన్నారు. తల్లిని, చెల్లిని మోసం చేసిన జగన్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అవహేళన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొనకొండ్ల సూరి, సర్పంచు లింగమయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు శీనా, ప్రతాప్, మద్దిలేటి, నిజాం, హెచ్ఎం రసూల్, రియాజ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ గర్భాశయంలో 2 కిలోల కణతి తొలగింపు

గుత్తి, జూన్ 3 ప్రభాతవార్త



మహిళ గర్భాశయం నుండి తొలగించిన కణతి



ఇన్‌సెట్లో డాక్టర్ బ్రహ్మారెడ్డి

పట్టణంలోని ప్రజా వైద్యశాలలో మంగళవారం ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శస్త్ర చికిత్సలో ఓ మహిళ గర్భాశయంలో వున్న రెండు కిలోల మేర కణతిని విజయవంతంగా తొలగించారు. వివరాలను వైద్యశాల పిఆర్ఒ ఇస్మాయిల్ వివరించారు. మండలంలోని అబ్బేదొడ్డి గ్రామానికి చెందిన లాలుస్వామి భార్య లక్ష్మీ గత కొన్ని సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడుతూ వుండేది. ఈమెకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆమె గర్భాశయంలో కణతి వున్నట్లుగా వైద్య సిబ్బంది గుర్తించారు. మధ్యాహ్నం ఆమెకు డాక్టర్ బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో వైద్య బృందం శస్త్ర చికిత్స నిర్వహించి కణతిని తొలగించారు. ఈ మేరకు ఆమెకు ఎలాంటి ప్రాణాపాయం లేదని డాక్టర్ తెలిపారు. ఆమె ప్రాణాన్ని కాపాడడంతో గ్రామస్తులు వైద్య సిబ్బందికి తమ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల దృష్టి మళ్లించడానికే వెన్నుపోటు దినం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బండారు ఆనంద్

గుంతకల్లు, జూన్ 3 ప్రభాతవార్త

గత వైకాపాపాలనలో జరిగిన కుంభకోణాలనుండి ప్రజలదృష్టి మళ్లించడానికే వెన్నుపోటుదినం అంటూ డ్రామాలు ఆడుతున్నారని టిడిపి పట్టణ అధ్యక్షులు బండారుఆనంద్ విమర్శించారు. మంగళవారం స్థానికపార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ పాలనలో తొలి ఏడాది జగన్ 10 శాతం హామీలను కూడా అమలు చేయలేదని, కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 70హామీలను అమలుచేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీని అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు దోచుకుని అదే పార్టీకి వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుండి గెంటేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలోనే మెగా డిఎస్‌సి, మొదటి నెలలోనే పెన్షన్ 4వేలకు పెంచడం, దీపం-2 కింద ఉచిత సిలిండర్లు, రోడ్ల గుంతలు పూడ్చివేత కార్యక్రమాలు చేపట్టిందని ఆయన గుర్తుచేశారు. ఈ సమావేశంలో నాయకులు పాల మల్లికార్జున, మాజీ కౌన్సిలర్ అంజి, గుజరి మహమ్మద్‌ఖాజా, నాయకులు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## రాచానపల్లిలో యోగా ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు




యోగా ట్రైనింగ్ సెంటర్ లో యోగా చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, జూన్ 03 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామ పంచాయతీలో ఇంటర్నేషనల్ యోగా డే కార్యక్రమం లో భాగంగా ఆర్మీ స్కూల్ కోడిమి క్రాస్ సమీపంలో గ్రామ స్థాయి యోగా ట్రైనింగ్ మంగళవారం నుంచి 18వ తేది వరకు ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని కావున ఆసక్తి కలవారు ఈ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని రాచానపల్లి గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ కోరారు.

## సరోజమ్మ మృతదేహానికి నివాళులర్పించిన ఎంపీటీసీ

అనంతపురం రూరల్, జూన్ 03 ప్రభాతవార్త



అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయతీ చైతన్య కాలనీ నికి చెందిన సరోజమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యం తో మరణించడంతో ఆమె మరణించిన విషయం తెలుసుకున్న స్థానిక వైస్సార్సీపీ ఎంపీటీసీ మహబూబు బీ సరోజమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబమును పరామర్శించి అనంతరం సరోజమ్మ అంత్యక్రియలకు 5000/ రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మరియు వైస్సార్సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీఎం యస్ యస్ సాధిక్ పాల్గొన్నారు.

సరోజమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎంపీటీసీ మహబూబ్ బీ సాధిక్

# భూ వివాదంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

## నలుగురికి గాయాలు



దాడిలో గాయపడిన గోవర్ధన్

**బత్తలపల్లి, జూన్ 3 ప్రభాతవార్త**

భూవివాదంలో ఇరువర్గాలు మధ్య ఘర్షణ తలెత్తడంతో నలుగురు గాయపడ్డారు. ఈ సంఘటన బత్తలపల్లి మండలం ఈదుల ముష్టూరు గ్రామంలోని చిన్న కొట్టాలలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈదుల ముల్లూరు గ్రామంలోని చిన్న కొట్టాలలో ఏడుగురు అన్నదమ్ములకు గాను నలుగురు అన్నదమ్ములు వీరయ్య, చిన్నప్ప, శివయ్య, గాలెప్పలకు సర్వే నెంబర్ 300లో భూమిని 40 సంవత్సరాల క్రితం బాగపరిష్కారాలు చేసుకున్నారు. అందులో 39016లో 75 సెంట్లు, 30012లో 50 సెంట్లు భూమిని చిన్నప్ప అనుభవిస్తున్నారు. చిన్నప్ప మరణానంతరం ఆయన కుమారులు శివప్రసాద్, గోవర్ధన్లు సాగు చేసుకుంటున్నారు గత పది సంవత్సరాలు నుంచి భూములు మార్పిడి చేయాలని వీరయ్య, శివయ్య. గాలెప్పలు వారి కుమారులు కుట్రతో బలవంతంగా పట్టాలు మార్చడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు సూర్యప్రకాష్ రావు అండతో దౌర్జన్యం చేస్తున్నట్లు తెలిపారు. సూర్యప్రకాష్ రావు పంచాయతీ చేసేందుకు ఆహ్వానించినా తాము నిరాకరించినట్లు తెలిపారు. దీంతో తహసీల్దార్ పై ఒత్తిడి తీసుకువచ్చి ఈ రోజు ఎలాగైనా సర్వే జరిపించాలని ప్రయత్నించాననన్నారు. తాము అభ్యంతరం తెలపడంతో వారు వెనుదిరిగినట్లు తెలిపారు. ఆ తరువాత శివయ్య, రమేష్, ఈరయ్య, శివశంకర్, గాలెప్ప అలియాస్ బాలు, సుకన్య అందరూ కలిసి తమ భూమిలో హద్దు రాయిని దౌర్జన్యంగా తొలగిస్తుండగా తాము సెల్ఫోన్లో వీడియో తీస్తుండగా వారు మాపై కట్టెలతో దాడి చేశారన్నారు. ఈ దాడిలో శివప్రసాద్, గోవర్ధన్ ఓ ప్రముఖ దినపత్రిక విలేకరి) ఈశ్వరమ్మ నందినికి గాయాలైనట్లు తెలిపారు. దీనికంతటికి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు సూర్యప్రకాష్ రావు అని వారు. ఆరోపించారు. కావున టీడీపీ నాయకుడు పైన, దాడికి పాల్పడిన వారిపైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా తమకు వారి నుంచి ప్రాణహాని ఉందని పోలీసులకు చెప్పినా రక్షణ కల్పించకపోగా, న్యాయం చేయడంలేదవారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయాన్ని జిల్లా ఎస్పీ, ధర్మవరం డిఎస్పీ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు గోవర్టన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బత్తలపల్లి పోలీసులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో హోంగార్డ్ కి తీవ్ర గాయాలు

**కొత్తచెరువు జూన్ 05 ప్రభాతవార్త.**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన హోంగార్డ్ రాంప్రసాద్ రెడ్డి దృశ్యం

మండల పరిధిలోని అప్పలవాం డ్లపల్లి గ్రామ సమీపంలో మంగళ వారం సాయంత్రం రెండు ద్విచక్ర వాహనాలు డీ కొనడంతో హోంగార్డ్కి రాంప్రసాద్ రెడ్డి కాలికి తీర్వ గాయాలు అయిన సంఘటన చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాలు మేరకు అనంత పురం ఎస్పీ ఆఫీసులో పనిచేస్తూ న్న హోంగార్డ్ రాంప్రసాద్ రెడ్డి తన మిత్రుడు రవితో కలిసి పెనుగొండ కి తన సొంత పనుల మీద ద్విచక్ర వాహనంలో వెళ్ళుచుండగా కొత్తచెరువు లక్ష్మి సినిమా థియేటర్ పనిచేస్తున్న సిబ్బంది బండ్లపల్లి నుంచి ద్విచక్ర వాహనంలో వస్తు ఢీకొనడంతో ఆయనకు కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి అనంతరం అతనిని పెనుగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం అనంతపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సురేష్ తెలిపారు.

# తోటలో పనిచేస్తూ గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన మాజీ మండల కన్వీనర్




గాయపడ్డ వ్యక్తిని పరామర్శిస్తున్న మాజీ మండల కన్వీనర్

**శెట్టూరు. జూన్. 03. ప్రభాతవార్త**

శెట్టూరు వార్త విలేకరుగా పనిచేస్తున్న శివ కుమార్. సోదరుడు తిప్పేస్వామి తోటలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు. కింద పడటంతో అతని ఎడమ చేయి. విరగడం జరిగింది. ప్రమాద విషయం తెలుసుకున్న మాజీ మండల కన్వీనర్. వై శివన్న యాదవ్. చికిత్స తీసుకుంటున్న. కన్వీనర్ ఆసుపత్రికి వెళ్లి. యోగక్షేమలు తెలుసుకున్నారు. తమ కుటుంబ సభ్యులకు జరిగిన ప్రమాదాన్ని తెలుసుకొని. పరామర్శించడానికి వచ్చిన మండల కన్వీనర్ కు. శివకుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఖరీఫ్ సీజన్ సాగు గురించి రైతులకు సూచనలు సలహాలు

**తాడిమర్రి జూన్ 3 (ప్రభాతవార్త)**



కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

మండల పరిధిలో యం అగ్రహారం వ ం రి య ు చిల్లకొండయ్య పల్లి గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం ని ర్వ హి ం చ డ ం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, రేకులకుంట వ్యవసాయ శాస్త్రవేత్త కెవిఎస్ సుధీర్ , రెడ్డిపల్లి వ్యవసాయ శాస్త్రవేత్త సుధా రైతులకు ఖరీఫ్ సీజన్ నందు పంట సాగుకు సన్నద్ధమైన పంట రకాల ఎంపిక, విత్తన శుద్ధి మరియు సాగులో పాటించవలసిన మెళకువలను వివరించారు. అలాగే రైతులు అడిగిన సందేహాలకు తగిన సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్క రైతు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వాడలని పెట్టుబడిని తగ్గించుకోవాలని, అదే విధంగా కాంప్లెక్స్ ఎరువులు కాకుండా సేంద్రియ ఎరువులను వాడాలని, దీని వలన మొక్కకు అవసరమైన మంచి పోషకాలను అందించడానికి అవకాశం ఉంటుందని అవగాహన కల్పించడం జరిగినది. అంతే కాకుండా రేకుల కుంట పరిధిలో యాంత్రికరణలో భాగంగా ట్రాక్టర్ కొరకు వ్యవసాయంలో ఉపయోగించే పరికరాలు అద్దెకు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఏడిఏ కృష్ణయ్య మండల వ్యవసాయాధికారి రమాదేవి ఉద్యానవన అధికారి అమరేశ్వరి వెలుగు ఏపిఎం సాంబశివుడు ఏటీఎంఏ బిటిఏం ప్రతిభ, రైతు సేవా కేంద్రం సిబ్బంది భారతి, శ్రీకాంత్, విజయ మరియు చిల్లకొండయ్యపల్లి గ్రామ సర్పంచ్ రామన్న రైతులు పాల్గొనడం జరిగింది.

# యోగాతో మానసిక ఒత్తిడి దూరం ఆర్డీవో మహేష్...!



యోగా చేస్తున్న అధికారులు

**ధర్మవరం, జూన్ 3(ప్రభాతవార్త)**

ప్రతి రోజూ ప్రాణాయామం, ధ్యానంచేయడం వల్ల ప్రయాణాల్లో వచ్చే మానసిక ఒత్తిడిని తగ్గించవచ్చని కావున ప్రతి ఒక్కరు యోగా చేయాలని ఆర్డీఓ మహేశ్ తెలిపారు.. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల మైదానంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు నిత్య జీవితంతో శారీరక,మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితులలో యోగా ఆరోగ్యాన్ని పరిరక్షిం చడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈనెల 10న ధర్మవరంలో నిర్వహించే యోగాంధ్ర2025 కార్యక్రమానికి అందరు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో మ న్సిపల్కమిషనర్ ప్రమోదకుమార్, ఇతర అదికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 5న త్రిపురసుందరీదేవి సమేత చంద్రమోళేశ్వరస్వామి విగ్రహప్రతిష్ట...!

**ధర్మవరం, జూన్ 3(ప్రభాతవార్త)**

పట్టణంలోని సాయినగర్ లోని షిర్డీసాయిబాబా ఆలయంలో త్రిపుర సుందరీదేవి సమేత చంద్రమోళేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఈనెల 5వతేదీన నిర్వహించడంజరుగుందని ఆలయ కమిటిసభ్యులు తెలిపారు. 5న ఉదయం విగ్రహప్రతిష్ట అనంతరం మహాకుంబాభిషేక మహోత్సవంతో పాటు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనం తరం అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్యాదవ్, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్, జనసేనరాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి హాజరవుతారన్నారు.

# బక్రీదు పండుగకు పరిటాలశ్రీరామ్‌ను ఆహ్వానించిన ధర్మవరం మైనార్టీసోదరులు...!



బక్రీదుపండుగకు ఆహ్వానిస్తున్న ధర్మవరం ముస్లీం మైనార్టీలు

**ధర్మవరం, జూన్ 3(ప్రభాతవార్త)**

ధర్మవరంలో ఈనెల 7న నిర్వహించే బక్రీదు వేడుకలకు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ ను ధర్మవరం ముస్లీం మైనార్టీలు ఆహ్వానించారు. మంగళవారం అనంతపురంలోని పరిటాల క్యాంప్ కార్యాలయానికి ముస్లీం మైనార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి నాగూర్ హుస్సేన్, ధర్మవరం ముస్లీం మైనార్టీ నాయకులు అత్తార్ రహీం, రాళ్లపల్లిషరీఫ్,కాలబాష,రావులచెరువు కుళ్లాయప్ప, స్టార్ గోల్డ్ సలీంబాషా, ఖాజా,నజీర్, కాకర్ల బాష,ఇమాములు పరిటాల శ్రీరామ్ ను కలిసి పుష్పగుచ్చం అందించి బక్రీదు పండుగ సందర్భంగా నమాజ్ కు రావాలని ధర్మవరం మైనార్టీ సోదరులు ఆహ్వానించారు.

# కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడండి...!

**ధర్మవరం, జూన్ 3(ప్రభాతవార్త)**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా చూడాలని అధ్యాపకులకు డీవైఈఓ సయ్యద్ దౌలా పేర్కొన్నారు. ్నమగళవారం ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేపట్టారు. రికార్డులను పరిశీలించారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని, ఈ ఏడాదిలాగే వచ్చే ఏడాది కూడా ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఆయన సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలుర కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, అద్యాపకులు పాల్గొన్నారు.

# పైపులైన్ మరమ్మత్తులకోసం ధర్మవరంలో రెండు రోజులు నీటిసరఫరా బంద్...!

**ధర్మవరం, జూన్ 3(ప్రభాతవార్త)**

ధర్మవరం మున్సిపాలిటీకి సరఫరాఅయ్యే తాగు నీటి పైపులైన్ మరమత్తుల కోసం ఈనెల 6,7 తేదీలలో తాగునీటి సరఫరా నిలిపివేయనున్నట్టు కమిషనర్ ప్రమోద్కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్నపల్లి నుండి ధర్మవరం వరకు పలు చోట్ల లీకేజీలు ఏర్పడి నీరు వృథాగా పోతుందని దీంతో పైపులైన్ ను మరమత్తులు చేయడానికి ఈనెల 6,7 రెండు రోజులపాటు తాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, పైపులైన్ మరమత్తుల అనంతరం తిరిగి 8వ తేదీ నుండి నీటి సరఫరాను పునరుద్దరణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున ప్రజలు సహకరించాలన్నారు.

# వ్యక్తి ప్రాణాలు కాపాడిన పుట్టపర్తి పోలీసులు

**పుట్టపర్తి టౌన్, జూన్ 3, ప్రభాతవార్త**



రాజేష్ శర్మకు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ

కుటుంబ కలహాలతో చిత్రావతి నదిలో దూకి ఆత్మ హత్య చేసుకోబోయిన వ్యక్తి ప్రాణాలను పుట్టపర్తి పోలీసులు చాకచక్యంగా కాపాడారు. సోమవారం రాత్రి ప్రశాంతిలో నివాసం ఉంటున్న కలకత్తాకు చెందిన రాజేష్ శర్మ అను వ్యక్తి ఆత్మహత్య చేసుకునేందుకు చిత్రావతి నదిలో దూకి చనిపోవాలనుకున్నాడు. అయితే ఆ ప్రాంతంలో ఉన్న కొందరు యువకులు, చిత్రావతిలో దూకిన వ్యక్తి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకొని నీటి మధ్యలో మునుగుతూ తేలుతూ ప్రాణాపాయ పరిస్థితిలో ఉండగా పోలీసులు మరియు యువకుల సహకారంతో బోటులో వెళ్లి నది మధ్యలో ఉన్న రాజేష్ శర్మను సమయస్పూర్తితో కాపాడి బోటు ద్వారా బయటికి తీసుకువచ్చారు. సదరు వ్యక్తిని పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. తమ వారిని కాపాడి ప్రాణాలు రక్షించిన పోలీసులకు, పట్టణ యువకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తి ప్రాణాలను రక్షించడంలో వెంటనే స్పందించిన పోలీసుల తీరుపై పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేశారు. సిఐ,ఏఎస్ఐ, సిబ్బంది, యువకులను జిల్లా ఎస్పీ వి. రత్న, డిఎస్పి విజయ్ కుమార్ అభినందించారు.

# వడిసిలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**మడకశిర జూన్ 03 ప్రభాతవార్త:**



పట్టణంలోని అమరాపురం బస్టాండ్ నందు వెలసిన శ్రీ వడిసిలమ్మ అమ్మవారి దేవాలయంలో మంగళవారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ,తదుపరి అమ్మవారి ఉత్సవ విగ్రహానికి అలంకరణ,ప్రాకారోత్సవం, దీపారాధన,విశేష పూజలు, మహ మంగళహారతి,తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు భక్తుల నడుమ ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ రోజు పూజా, ప్రసాదం కార్యక్రమాలు ఏర్పాటు చేసిన వారు పట్టణంలోని బోయగేరికు చెందిన శ్రీమతి శ్రీ సాకమ్మ అంజనప్ప వీరి కుమారులు ,శ్రీమతి శ్రీ రాజి అంజి మరియు శ్రీమతి శ్రీ రమేష్ వారి కుటుంబ సభ్యులు. వారికి వారి కుటుంబానికి, మహిళలకు, భక్తులకు, తదితరులకు దేవాలయం కమిటీ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలంటూ రైతుల వినతి



ఏడీసీకి వినతి పత్రం ఇస్తున్న కర్ణాటక రాష్ట్ర రైతుసంఘం పదాధికారులు

**బళ్లారి, జూన్03, ప్రభాతవార్త;**

తుంగభద్ర డ్యాంలో శిథిలావస్థకు చేరిన క్రస్ట్ గేట్లను వెంటనే మార్చి కొత్త గేట్లను అమర్చాలని వ్యవసాయశాఖచే నూతన వంగడం విత్తనాలను రైతులకు పంపిణీ చేయాలని కర్ణాటక రాష్ట్ర రైతుసంఘం-హసీరుసేన జిల్లాశాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లాధికారికి రాసిన వినతి పత్రాన్ని ఏడీసీ మహమ్మద్‌జుబేరాకు అందజేసిన జిల్లాధ్యక్షుడు సంగనకల్ కృష్ణ, నాయకులు బైలూరు వీరేష్, తిప్పేస్వామి, నీలకంఠ, ఎర్రిస్వామి, గాదిలింగలు మాట్లాడుతూ తుంగభద్రకు వరదనీరు వచ్చి చేరుతున్నదని, డ్యాం పూర్తిస్థాయిలో నిండకముందే క్రస్ట్ గేట్లను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని కోరారు. ఈ యేడాది ముందుగానే వర్షాలు పలకరించడంతో రైతులు కంది, మొక్కజొన్న విత్తనాల కోసం అగచాట్లు పడుతున్నారని, మార్కెట్‌లో నాసిరకం విత్తనాలు, ఎరువులు కనిపిస్తున్నాయని, వీటిని నియంత్రించాలని, రైతులకు ఐ.టి.బి.టి. కంపెనీల విత్తనాలను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# కార్మికుల పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశం కల్పించాలి




ఏడీసీ మహమ్మద్‌జుబేరాకు వినతి పత్రం అందజేస్తున్న కళ్యాణ కర్ణాటక కార్మిక సంఘం నాయకులు

**బళ్లారి, జూన్03, ప్రభాతవార్త;**

బళ్లారి జిల్లాలో ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలైన మొరార్జీదేశాయి, ఏకలవ్య తదితర పాఠశాలల్లో కార్మికుల పిల్లలకు, షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు హాస్టల్ వ్యవస్థను కల్పించాలని కళ్యాణ కర్ణాటక కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. జిల్లాధికారికి రాసిన వినతి పత్రాన్ని ఏడీసీ మహమ్మద్‌జుబేర్‌కు అందజేసిన సంఘం అధ్యక్షుడు లక్ష్మణ తదితరులు జిల్లాలోని నగర, పట్టణ ప్రాంతాల్లో అధికంగా ఎస్సీ కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నారని, వారి తల్లిదండ్రులు దిన కూలీ కార్మికులుగా బెంగళూరు తదితర ప్రాంతాలకు కూలీ పని చేసేందుకు వలస వెళ్లారని, వారి పిల్లలు చదువు నుంచి వంచితులవుతున్నారని, ప్రస్తుతం జిల్లాలో ప్రయివేట్ పాఠశాలల్లో అడ్మిషన్లు ప్రారంభం కాగా, ఈ స్కూళ్లల్లో అధిక ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి ఉండడంతో కూలీ కార్మికుల పిల్లలు వాటిల్లో చేరే శక్తి లేదని, ప్రభుత్వం దీనిని గమనించి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న మొరార్జీ, వాజ్‌పేయి, అంబేడ్కర్, ఏకలవ్య తదితర రెసిడెన్షియల్ పాఠశాలల్లో అవకాశం కల్పించాలని చెప్పారు. ప్రస్తుతం 25 సీట్లకే పరిమితం చేసినందున మిగతా ఎస్సీ వర్గాలకు చెందిన పిల్లలకు సదరు పాఠశాలల్లో అడ్మిషన్లు లభించక ఉండాల్సి వస్తోందని, కార్మికుల పిల్లలందరికీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అడ్మిషన్లు కల్పించాలని, ఎస్‌సీపీ, డీఎంఎఫ్ నిధుల ద్వారా మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో సంఘం గౌరవాధ్యక్షుడు జె.వి.మంజునాథ్, కార్యాధ్యక్షుడు యాళ్పి మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి సిద్దేశ్‌ముండ్రగి, కార్మిక నాయకులు మల్లీశ్వరి, బాబువర్ధన్, శివనాయక్, చంద్రన్న, ఏ.కె.తిప్పయ్య, దళిత నాయకులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# ఇనుప ఖనిజం లారీల పర్మిట్ వ్యవధిని పెంచండి

## - బళ్లారి జిల్లా రా మెటీరియల్స్, ఫినిష్డ్ గూడ్స్ క్యారియర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాని



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న బళ్లారి జిల్లా మైనింగ్ లారీల యజమానుల సంఘం అధ్యక్షుడు వెంకటరావు(నాని)

**బళ్లారి, జూన్03, ప్రభాతవార్త;**

జిల్లాలోని సండూరు తాలూకాలోని ఇనుప ఖనిజం గనుల నుంచి ఐరన్‌ఓర్‌ను రవాణా చేసే మైనింగ్ లారీల పర్మిట్ వ్యవధిని పెంచాలని బళ్లారి జిల్లా మైనింగ్ లారీల యజమానుల సంఘం అధ్యక్షుడు వెంకటరావు(నాని) తెలిపారు. స్థానిక పత్రికాభవన్‌లో మంగళవారంనాడు ఏర్పాటు చేసిన పత్రికాగోష్టిలో ఆయన మాట్లాడుతూ శని, ఆదివారాల్లో, ఇతర ప్రభుత్వ సెలవు దినాల్లో గనులు, భూవిజ్ఞానశాఖ అధికారులు కార్యం నిర్వహిస్తే ప్రమాదాలు నియంత్రించడంతోపాటు ఆ మార్గంలో వచ్చే గ్రామాల ప్రజలు ప్రమాదాలబారిన పడకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. రోజుకు 12 గంటలు మాత్రమే ఇనుప ఖనిజం రవాణాకు అనుమతినిచ్చినట్లు, ఈ సమయాన్ని మరింత పెంచాలని డిమాండ్ చేశారు. గనులు, భూవిజ్ఞానశాఖ అధికారులు తమ విధుల సమయాన్ని 24 గంటలకు విస్తరించే విషయమై యోచన చేయాలని చెప్పారు. మైనింగ్ లారీలు సంచరించే రోడ్ల సురక్షిత దృష్ట్యా పాడైపోయిన రోడ్లను వేయించాలని, దీని ద్వారా మైనింగ్ లారీలు ప్రమాదాలబారిన పడకుండా ఉంటాయని చెప్పారు. చెక్‌పోస్టులలో తనిఖీలు చేపట్టి ఓవర్‌లోడ్‌తో వెళ్లే లారీలకు జరిమానా విధించే సౌలభ్యాన్ని జారీలోకి తీసుకురావాలని తెలిపిన ఆయన, ఇనుప ఖనిజం రవాణాచేసే లారీలను క్రమబద్ధీకరించి రవాణా జరిగే దిశలో జిల్లా మైనింగ్‌శాఖ అధికారులు తగురీతిలో చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు. ఈ సందర్భంలో సంఘం నాయకులు శేఖర్‌నాయక్, మహబూబ్‌బాషా, దాదాపీర్, పాలాక్షిగౌడ తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం నుండి బెంగుళూరు రూ. 50 లే

## - నేడు అనంతపురం నుంచి రైలు ప్రారంభం
## - అనంతపురం ఎంపీ అంబికా చేతుల మీదుగా ప్రారంభం

**అనంతపురం, జూన్ 3, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం నుంచి బెంగళూరు వెళ్లాలంటే హైదరాబాద్, ముంబై, కాచిగూడ, విజయవాడ నుంచి వచ్చే రైళ్లల్లో ప్రయాణించాల్సి ఉంటుంది. అయితే రిజర్వేషన్లలో సీట్లు నిండిపోవటంతో అనంతపురం నుంచి బెంగళూరుకు వెళ్లాలంటే స్థానికులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇక బస్సులలో వెళ్దామంటే ఛార్జీల భారం. ఈ నేపథ్యంలో మెము రైలు అందుబాటులోకి వస్తే తక్కువ ఛార్జీతోనే బెంగళూరు వెళ్లొచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ప్రారంభం కానున్న అనంతపురం బెంగళూరు మెము రైలులో అనంతపురం నుంచి బెంగళూరుకు ఛార్జీ రూ.50 ఉండొచ్చని తెలుస్తోంది. దీంతో తక్కువ ఛార్జీతోనే బెంగళూరు వెళ్లొచ్చని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.అనంతపురం బెంగళూరు మెము రైలు టైమింగ్స్ ఇవే..మరోవైపు 66559 నంబరుతో మెము రైలు బెంగళూరులోని కేఎస్ఆర్ రైల్వేస్టేషన్ నుంచి ఉదయం 8.35 గంటలకు బయల్దేరుతుంది. ఈ రైలు మధ్యాహ్నం 12.23 గంటలకు పుట్టపర్తికి చేరుకుంటుంది. ధర్మవరం రైల్వేస్టేషన్‌కు 1.05కు, అనంతపురం రైల్వేస్టేషన్‌కు 1.55 గంటలకు చేరుకుంటుంది. అనంతరం తిరుగు ప్రయాణంలో 66560 నంబరుతో అనంతపురం బెంగళూరు మెము రైలు బయల్దేరనుంది. ప్రతి రోజూ మధ్యాహ్నం 2.10 గంటలకు అనంతపురం రైల్వేస్టేషన్‌లో బయలుదేరి.. ధర్మవరం రైల్వేస్టేషన్‌కు 3.00 గంటలకు చేరుకుంటుంది. సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) 3.50కు చేరుకుంటుంది. అలాగే రాత్రి 7.50 గంటలకు బెంగళూరుకు చేరుకుంటుందని రైల్వేశాఖ అధికారులు వెల్లడించారు. మరోవైపు అనంతపురం బెంగళూరు అనంతపురం మెము రైలు పుట్టపర్తి, సోమేశ్వర, విదురాశ్వర్థం, కొత్తచెరువు రైల్వేస్టేషన్, బాసంపల్లె, చిగిచెర్ల, జంగాలపల్లె, ప్రసన్నాయపల్లె స్టేషన్లలో ఆగుతుంది. బుధవారం మధ్యాహ్నం అనంతపురం రైల్వేస్టేషన్లో ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ ఈ రైలును ప్రారంభించనున్నారు. రైల్వే ఉన్నతాధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు

# మండల సర్వేయర్ కు నోటీసులు

**గుడిబండ, జూన్ 3 ప్రభాతవార్త**

మండలంలో అనధికారసర్వేయర్ రైతులభూములలో సర్వేలు నిర్వహిస్తూ రైతుల వద్ద నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నాడని ప్రభుత్వ సర్వేయర్ లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో మండల సర్వేయర్ కు తహశీల్దారు నోటీసులు అందజేశారు. ఇటీవల ప్రభుత్వం ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజల నుండి సర్వేయర్ల పనితీరును ఆరా తీసింది. ఈ క్రమంలో సర్వేయర్‌లు ప్రజల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు రావడంతో సర్వేయర్ లు కంగుతిన్నారు. తమకు తెలియకుండా ఓ అనధికార సర్వేయర్ ప్రజల నుండి డబ్బులు వసూలు చేయడంతో ప్రభుత్వానికి తాము వివరణ ఇవ్వాల్సి వచ్చిందని కావున అనధికార సర్వేయర్ ఆయనకు సహకరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దారు కు సర్వేయర్ లు ఫిర్యాదు చేశారు. ఈ విషయం పై మండల సర్వేయర్, అనధికార సర్వేయర్ లు తహశీల్దారుకు వ్రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని నోటీసులు అందించారు.

# దివ్యాంగల అథ్లెట్ల కోసం అంతర్జాతీయ స్థాయి క్రీడా శిక్షణ

**అనంతపురం న్యూటౌన్, జూన్ 3 ప్రభాతవార్త**




పోస్టర్లను విడుదల చేస్తున్న అధికారులు

భారతదేశంలోని దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొట్టమొ దటి బహుశాఖ క్రీడల శిక్షణ కేంద్రం, అటల్ బిహారీ వాజ్‌పేయి ట్రైనింగ్ సెంటర్ ఫర్ దివ్యాంగ స్పోర్ట్స్ అని విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.వినోద్ తెలిపారు. ఈ కేంద్రం ప్రపంచ స్థాయి శిక్షణ, వసతి, క్రీడా కిట్లు, ఆహార మద్దతు, పోటీ అను భవం, ఇతర సదుపాయాలు అందిస్తుందన్నారు. దీని లక్ష్యం జాతీయ, అంతర్జాతీయ పోటీల కోసం పారా అథ్లెట్లను సిద్ధం చేయడం. జుపతిభ ఆధారంగా అథ్లెట్లకు ఒక సంవత్సరం పాటు హాస్టల్‌లో ఉచిత శిక్షణ పొందే అవకాశం లభిస్తు ందన్నారు. సీట్లు పరిమితంగా ఉన్నాయని ఈ నెల 10లోపు దరఖాస్తు చేసుకోవాలనిసూచించారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. ఇతర వివరాలకు 0751-2991397కు ఫోన్ చేయాలని సూచించారు.

# ఈ నెల 5న ఉచిత హిందీ మోడల్ డిఎస్సీ పరీక్ష

**అనంతపురం న్యూటౌన్, జూన్ 3 ప్రభాతవార్త**



ఎస్.గైబువల్లి

హిందీ సేవా సదన్ యాప్‌లో ఈ నెల 5వ తేదిన డిఎస్సీ హిందీ మోడల్ రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సమయంలో ఉచిత ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని హిందీ సేవా సదన్ వ్యవస్థాపక కార్యదర్శి ఎస్.గైబువల్లి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ.. ఇదివరకే మోడల్ డిఎస్సీ హిందీ మోడల్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా హిందీకి సన్నద్ధం అవుతున్న హిందీ అభ్యర్థులు కోరిక విన్నపం మేరకు రెండవ మోడల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతోందని వివరించారు. మరిన్ని వివరాలకు 9581386150లో సంప్రదించాలని కోరారు.

# చీటీల పేరుతో కుచిటోపి పెట్టిన వ్యక్తిపై త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు త్రీ టౌన్ సీఐ శాంతి లాల్

**అనంతపురం కలెక్టరేట్ జూన్ 3 ప్రభాతవార్త**

అనంతపురం నగర ప్రాంతంలోని ప్రసన్నాయపల్లి సంఘమిత్ర నగరంలో నివాసముటున్న వ్యక్తి చీటీల పేరుతో కుచ్చుటోపి పెట్టారని చీటీ కట్టిన బాధితులు మంగళవారం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని సిఐ శాంతి లాల్ చెప్పారు. ప్రసన్నయ్యపల్లి ప్రాంతంలోని సంఘమిత్ర నగర్ లో నివాసం ఉంటున్న రామ్మోహన్ చాలా సంవత్సరాలుగా మాతో చీటీలు కట్టించుకుంటున్నాడని అనంతపురం నగరంలో నివాసం ఉంటున్న గంగరాజు భార్య లక్ష్మీదేవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రభుత్వం నుండి చీటీలు వేసుకోవడానికి మాకు పరిమిషన్ ఉందని మాయమాటలు చెప్పడంతో ఆ వ్యక్తిని నమ్మి చీటీలు కట్టామన్నారు. నా కుమారుదు టైలరింగ్ చేస్తూ జీవనం చేస్తున్న సమయంలో కుటుంబానికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ చీటీల మాయలో పడి మోసపోయావని బాధితరాలు 3 టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని త్రీటౌన్ సీఐ శాంతి లాల్ చెప్పారు

